శ్రీ రామ చంద్ర మిషన్®

India ECHOES
ONE WORLD ONE HUMANITY




# మాస్టర్ గారి రిపోర్ట్

ఆగష్టు పదిహేనవ తేదీన జరిగిన అసాధారణ సర్వ సభ్య సమావేశం ముగిసిన తరువాత, మాస్టరుగారు మనసు చాలా తేలికపడినట్లుగా కనిపించారు, అయినా ఎప్పటిలాగే చురుకుగా ఉన్నారు. పదహారవ తేదీ ఉదయం, కాటేజీలో ఉన్నవారందరినీ గోల్డెన్ బుక్‌లో సంతకం పెట్టమని కోరారు.  అందరిచేత సంతకాలు చేయించే వీలును కల్పించటానికి, దీనికి సంబంధించిన వాలంటీర్ ఇంచార్జిని పిలిచి తన చుట్టూ ఉన్న అభ్యాసీలందరినీ సెమ్మదిగా మందలించారు. పని ఎంత చిన్నదైనప్పటికీ, ఆ ప్రక్రియ పూర్తయ్యేవరకూ ఉండే ఆయనలోని నిబద్ధతను ఆయన మరోసారి కనబరచారు.

మాస్టరుగారి ఆరోగ్యం ఇంకా పూర్తిగా సంతృప్తిగా లేకపోవడం వల్ల వారు తమ దినచర్యను కొంచెం తగ్గించుకున్నారు. ఉదయం, రోజు ఫిజియోథెరపిస్టుతో కలిసి కొంత పని చేస్తారు. ఫిజియోథెరపి తరువాత, కొంత సమయం విశ్రాంతి తీసుకుంటారు. వారు తమ దినచర్యను సాధ్యమైనంతవరకూ పాటించాలనుకుంటారు–అల్పాహారం తీసుకోవడం, వార్తాపత్రికను చదివించుకుని వినడం వంటివి చేయడానికి ప్రయత్నిస్తూంటారు. ఆ తరువాత వారు తన సమయాన్ని ఈ మెయిల్స్ చూడడంలోనూ, తనపని చేసుకోవడంలోనూ గడుపుతారు. సాయంకాలం మరోసారి ఫిజియోథెరపి చేయాల్సి ఉంటుంది, మధ్యలో ఒక్కోసారి, బయటికి వచ్చి కొంచెం నడుస్తారు, కొంతసేపు వీల్ చెయిర్లో కూర్చొని చుట్టూ అభ్యాసీలతో గడుపుతారు. మొదట్లో వాకర్ సహాయంతో నడిచేవారు, తరువాత తన చేతికర్ర సాయంతోనే నడవడం ప్రారంభించారు. ఇవన్నీ ఆయన ఆరోగ్యం సెమ్మదిగా, నిలకడగా మెరుగుపడుతోందనడానికి సంకేతాలు.

ఒకసారి, మాస్టరుగారు విస్పర్స్ మెసేజ్ ను వింటున్నారు, అందులో మనందరిమధ్యా ఉండవలసిన ఐకమత్యం గురించిన ప్రస్తావన ఉంది. మన సత్సంగాలలో మనమధ్య ఐకమత్యాన్ని, సామరస్యాన్ని పెంపొందించుకోవలసిన ఆవశ్యకతను మాస్టరు గారు ప్రస్తావించారు.

ఆగష్టు ఇరవై, ఇరవైఒకటో తేదీలలో మాస్టరుగారికి ప్రత్యేకమైన మెడికల్ చెకప్ లు జరిగాయి. అన్ని రిపోర్టులు అనుకూలంగా బాగున్నాయి.




ఒకరోజు మధ్యాహ్నం మాస్టరుగారు, తాను చాలా సం.ల క్రిందట యూరప్ లో చూసిన రెండు సినిమాలలో ఒక సినిమాను గుర్తుచేసుకున్నారు. ఈ సినిమాను పారిస్ లోని సర్బోన్ యూనివర్సిటీలో సహజమార్గం గురించి ఒక ప్రెజెంటేషన్ ఇచ్చిన రోజునే చూసారట. ఈ సినిమా పేరు: "మనికా: ద గర్ల్ హు లివ్‌డ్ ట్వైస్", అది పునర్జన్మకు సంబంధించిన కథ. ఆ సినిమాను చూస్తున్నంతసేపు మాస్టరుగారు పూర్తిగా లీనమైపోయారు.

ఆగష్టు ఇరవై ఆరు, ఉదయం పదకొండు గం.లకు, మాస్టరు గారు ఆశ్రమం అంతా నలభై–ఐదు నిమిషాలు తిరిగారు. "ఇప్పటి దాకా నన్ను బంధించినట్లుంది, ఇప్పటికి బయట పడినట్లుంది" అన్నారు. క్యాంటిన్, కిచెన్, ఇంకా లైబ్రరీ బ్లాక్ క్రింద ఉన్న బేస్ మెంట్ తిరిగి, అక్కడున్న ఎక్సర్‌సైజ్ మెషిన్‌లను చూసారు. అక్కడినుండి మెడిటేషన్ హాలుకు వెళ్ళి, అక్కడ జరుగుతున్న పనుల వివరాలను సో.జాకీతో మాట్లాడి తెలుసుకున్నారు. కొంత సమయం కాటేజీ వరండాలో విశ్రాంతి తీసుకున్న తరువాత, డైనింగ్ హాలులో భోజనం చేయాలని నిర్ణయించుకున్నారు, వారు అక్కడ భోజనం చేసి నాలుగునెలలపైనే అయ్యింది.

ఒకరోజు ఫిజియోథెరపి పూర్తయిన తరువాత మాస్టరుగారు భాషల గురించి డాక్టర్లతో మాట్లాడుతున్నారు. వారిలా అన్నారు, " మనిషి హృదయాన్ని చేరుకోవాలంటే కడుపు ద్వారా కాదు, నాలుక ద్వారా అని, నేను ఇంతకుముందు కూడా చెప్పాను. అతను మాట్లాడే భాషలోని మనం కొన్ని పదాలే మాట్లాడినా, అతని హృదయాన్ని స్పృశించగలుగుతాం". అందరికీ ఆశ్చర్యం కలిగేలా, వారు అరబిక్ భాషలో కొన్ని వాక్యాలను పలికారు. ఫిజియోథెరపి తరువాత వారు బాగా అలసిపోయారు, "ఎవరైనా నాలుగడుగులు వేయమంటే, నేను నేను వెళ్ళి పడుకుండిపోతాను!" అన్నారు.

ఆగష్టు ఇరవైతొమ్మిదో తేది, బుధవారం, మాస్టరుగారికి గుండె పనితీరును ఇరవైనాలుగు గంటల పాటు నిరంతరంగా పరిశీలించడం కోసం వారి గుండె మీద మెషిన్లు అమర్చారు.







వారిని తమ దినచర్యను చేసుకోవచ్చని చెప్పడంతో, సాయంకాలం వీల్ చైర్లో ఆశ్రమం అంతా తిరగాలని అనుకున్నారు. ఐతే, అప్పుడే చిన్న చినుకులు మొదలవడంతో, వారు వెనక్కి వచ్చి వరండాలో కూర్చున్నారు. మాస్టరుగారు వామనావతారం, శుక్రాచార్యుడు కథను గుర్తుచేసుకున్నారు. అందులో శుక్రాచార్యుడు ఎలా తన కన్నును పోగొట్టుకున్నాడో చెప్పారు. తన ఎదురుగా కూర్చున్న కంప్యూటర్ నిపుణులను చూసి ఇలాంటి కథలు వారికి తెలియవని జోక్ చేసారు.

సో.అలా, సోదరుడు. ఇగోర్ లు తయారు చేసిన "ద గోల్డెన్ సైలెన్స్ ఆఫ్ సత్కోల్" అనే డి వి డి ని మాస్టరుగారికి ఇచ్చారు, అనంతరం మాస్టరుగారు దానిని చూడాలని ఆసక్తిని వ్యక్తపరచారు. మాస్టరుగారిని దానిని క్షుణ్ణంగా వీక్షిస్తుంటే, అక్కడి వాతావరణమే మారిపోయింది, అందరినీ సత్కోల్ తీసుకెళ్ళినట్లుంది.

సెప్టెంబరు పదకొండవ తేది, మంగళవారం, 'గాయత్రి' నిర్మించి యాభై సం.లు పూర్తయ్యాయి. తాను ఒక వేడుకగా దీనిని జరుపుకోవాలనుకున్నానని, కాని ఆరోగ్యం సరిగా లేకపోవడం వలన చేయలేకపోయానని మాస్టరుగారన్నారు. మాటల మధ్యలో, వారన్నారు, "భార్యకుండవలసిన ముఖ్య లక్షణం, ప్రేమించగలగడం, వంటచేయడం తెలిసుండడం, పిల్లల్ని సరిగ్గా పెంచగలగడం. కానీ ఈరోజుల్లో మనకు అందమైన భార్యలు కావాలి, ఆ తరువాత అందరూ ఆమెను చూస్తున్నారని ఈర్ష్య పడతాము".

ఒక అభ్యాసీ అడిగారు, "మీరు అభ్యాసీలను కలవడం, విశ్రాంతి తీసుకోవడం, ఈరెండింటినీ ఎలా సమతుల్య పరుస్తారు?" అని. మాస్టరుగారన్నారు, "నేను నాపనిని ప్రేమిస్తాను, ప్రేమ ఉన్నచోట పరిమితులుండవు." మాస్టరు తరువాత కన్హా ప్రాజెక్ట్ టీం సభ్యులతో మాట్లాడి, రాబోయే 2013, ఏప్రిల్ 30 న జరిగే బాబూజీ మహరాజ్ వేడుకలకు కొన్ని సూచనలు చేసారు.

అనంతరం మాస్టరుగారు మెడిటేషన్ హాలుకు వచ్చి, అక్కడ జరుగుతున్న పనులను తిలకించారు, తిరిగి వచ్చేటప్పుడు, డార్మిటరీ ఎ వద్ద ఆగి, విశాఖపట్నం నుండి వచ్చిన అభ్యాసీలకు సో.రాఘువన్ గారు ఇస్తున్న ఉపన్యాసాన్ని విన్నారు. మాస్టర్ అప్పుడు ఒక పదిహేను ని.ల సిట్టింగ్ ఇచ్చి కాటేజికి వచ్చారు.

మాస్టరు గారు సో.మాధవ రెడ్డి గారి ఇంట్లో ఉండటానికి నిర్ణయించుకున్నారు, తద్వారా కాటేజీ నిర్మాణ పనులు త్వరగా జరుగుతాయని. సో.మాధవ గారింట్లో వారు ఉండడానికి కారణం వారికి విశ్రాంతి దొరుకుతుందని, అక్కడికికూడాఅభ్యాసీలు నిరంతరంగా వారిని కలవడానికి వస్తూనే ఉన్నారు. అభ్యాసీలను కలవడానికి మాస్టరు గారు వీలైనంతవరకు ప్రయత్నిస్తూనే ఉన్నారు. అయితే వారు త్వరగా కోలుకోవాలంటే వారికి విశ్రాంతి చాలా అవసరం అని అందరమూ అర్థం చేసుకోవాలి.

ఒక రోజు సాయంత్రం, మాస్టరుగారు తన బెడ్ రూం నుండి చేతికర్ర సాయంతో నడవడం వారు కోలుకుంటున్నారనడానికి నిదర్శనం. మాస్టరు గారు బయట కొంచెంసేపు కూర్చుని, అనంతరం తన వీల్ చైర్ ను తానే నడుపుకుంటూ లోపలికి వెళ్ళారు. వారు అప్పుడు బాధ, వేదనల గురించి మాట్లాడారు. తమ వికాసానికి, పురోగతికి వీటిని నవ్వుతూ అంగీకరించివలసిన ఆవశ్యకతను వివరించారు. తాను కర్రతో నడిచేది కేవలం తరువాత వచ్చే ఇబ్బందిని ఎదుర్కోడానికేనని, దానిని తాను అధిగమించాలని అన్నారు.

సెప్టెంబరు ఇరవై రెండు, శనివారం, మాస్టరుగారికి ఉదయం పంటి చెకప్ జరిగింది. తరువాత పదకొండున్నరకి డార్మిటరి ఏ కి వెళ్ళారు. కోస్తాంధ్ర నుండి వచ్చిన అభ్యాసీలను కలిసారు, సమయాన్ని వృధా చేయకుండా వికాసంకొరకు సద్వినియోగ పరచుకోవాలని వివరించారు. అనంతరం కొద్దిసేపు సిట్టింగ్ ఇచ్చారు. వారి ప్రసంగంలో మాస్టరుగారు ఇలా అన్నారు.










"మనకున్న సమయాన్ని సద్వినియోగపరచుకుని పురోగతి కొరకు కృషి చేయవలసిన ఆవశ్యకతను వివరింలారు". సమయాన్ని వృధాచేస్తే తిరిగి పొందలేమనే విషయాన్ని అందరూ గుర్తించాలని వారు కోరారు.

మాస్టరు గారు హాలు బయటిదాకా వచ్చి కూర్చున్న సందర్భాలలో అభ్యాసీలందరూ వారి చుట్టూ కుర్చునేవారు. అలాంటి ఒక సందర్భంలో, చాలామంది అభ్యాసీలు వచ్చి వారి చుట్టూ కుర్చున్నారు. మాస్టరుగారు చాలా నీరసంగా, అలసిపోయి కనబడుతున్నారు, అయినా చెప్పకుండానే సిట్టింగ్ ఇవ్వడం ప్రారంభించారు. పదిహేను ని.ల తరువాత 'దట్సాల్' అన్నారు. అనంతరం టర్కి నుండి వచ్చిన అభ్యాసీ జంట ఒకరు, అక్కడ సంస్థ యొక్క విషయాలను చెబుతుంటే, మాస్టరుగారు చాలా సంతోషించారు.

ఒక ఆదివారం ఉదయం, ఆశ్రమంలో సత్సంగ్ జరిగే సమయానికి, మాస్టరుగారు సో.మాధవ ఇంట్లో సత్సంగ్ నిర్వహించారు. తరువాత సో.కమలేష్ మాస్టరుగారితో, సత్సంగ్ మధ్యలో ఒకవిధమైన లోతైన అనుభూతి కలిగిందని చెప్పగా, తాను సత్సంగ్ నిర్వహిస్తున్నప్పుడు, మధ్యలో తాను అజీదరినీ అందులో కలిపాననీ, అందువలననే అలా అనిపించిందనీ మాస్టరుగారు వివరించారు.

సెప్టెంబరు ఇరపై ఎనిమిది, శుక్రవారం, సో.కమలేష్ గారి పుట్టినరోజు సందర్భంగా మాస్టరు గారు ప్రసాదాన్ని నివేదించి, అందరికీ పంచారు. సాయంకాలం కలకత్తా అభ్యాసీలందరూ సో.మాధవ గారింటి బయట ఎదురుచూడసాగారు. మాస్టరు గారు బయటికి వచ్చి కాసేపు కూర్చున్నారు. అక్కడకొచ్చిన అభ్యాసీలందరూ మాస్టరుగారిని కలిసేసరికి తృప్తి చెందారు.




చైనీయుల సెమినార్ ప్రారంభానికి ముందు, నిర్వాహకులందరూ మాస్టరుగారితో కలిసి, సెమినార్ జరగబోయే వారంరోజులలో చేయబోయే కార్యక్రమాలను వివరించారు. చైనా, తూర్పు దేశాలనుండి దాదాపు డెబ్బై మంది ఈ సెమినారుకు హాజరయ్యారు. అక్టోబర్ రెండు, మంగళవారం, మాస్టరుగారు డార్మిటరీ ఎ కి వెళ్ళి ఆ సెమినార్లో పాల్గొన్నారు. వారికి సత్సంగ్ ఇచ్చి, ఉపన్యసించారు. వారి ప్రసంగంలో, "కాలేజీలో నేను విద్యార్థిగా ఉన్నరోజుల నుండి, నాకు చైనీయుల సంస్కృతి, తత్వం పట్ల చాలా ఇష్టం ఉండేది. కన్ఫూషియస్ కు, తావొ లె చింగ్ కు సంబంధించిన కొన్ని పుస్తకాల కాపీలు తెచ్చుకునేవాడిని, అవంటే నాకెంతో ఇష్టం, 'ఐ-చింగ్-ద బుక్ ఆఫ్ చేంజస్' నన్నెంతగానో ఆకర్షించింది. తనకు చైనా రావాలనుందనే అభిలాషను వారు వ్యక్తం చేసారు, "నేను మీ దేశాన్ని చూసాను, ఒకటి రెండు ప్రాంతాలేపైనా, మళ్ళీ నా మాస్టరుగారు నాకు అనుమతిస్తే నేను మళ్ళీ వస్తాను, మీకు తెలుసుగా అది చాలా దూరంలో ఉంది. అయితే ఏదో ఒకరోజు నేను కోల్కతాలో విశ్రాంతి తీసుకోవడానికి వెళతాను, అక్కడి నుండి కున్మింగ్ వెళతాను. మీరందరూ నన్ను కావాలనుకుంటే." చైనీయులు, భారతీయులు తమ పురాతన సంస్కృతిని, తత్వాన్ని, చారిత్రాత్మక సంఘటనలను పంచుకుంటారు అని అన్నారు. వారు ఇంకా ఇలా అన్నారు, "చైనా భాష తెలియని ఈ ముసలివాడిని చూడడానికి మీరందరూ మళ్ళీ మళ్ళీ రావాలి, అయినా మిమ్ములనందరినీ కలవగలుగుతున్నందుకు, మీతో మాట్లాడినందుకు, మళ్ళీ వచ్చేసంవత్సరం అక్టోబరులో జరిగే సెమినారుకు మిమ్మల్ని ఆహ్వానించగలుగుతున్నందుకు, నా మాస్టరుగారికి కృతజ్ఞతలు.

ఒకరోజు సాయంత్రం ఇద్దరు రష్యన్ సోదరీ అభ్యాసులు మాస్టర్‌కు తిరిగి తమ దేశానికి వెళ్ళివస్తామని చెప్పడానికని వచ్చారు. కలిసి ఏదైనా సందేశాన్ని ఇమ్మని కోరారు. దానికి మాస్టరు గారు, "చూడండి, ఈ ప్రపంచాన్ని మార్చడానికి మనం రాలేదు. అది ఉన్నతస్థాయిలో జరిగే ఆధ్యాత్మిక కార్యం. కాని మనం ఒకరొకరిగా ఒక్కొక్కరినీ, చక్కటి హృదయాలను, స్పష్టమైన హృదయాలను తీసుకు వచ్చినట్లయితే, మెల్లమెల్లగా మార్పు వస్తూ ఉంటుంది. ఒక రాయి చెరువులో వేసినప్పుడు తరంగాలు అలా సాగుతూ ఉంటాయి. మన పని చిన్నదనీ, పెద్దదనీ అనుకోకూడదు. మనం చెయ్యాలి అంతే. నేనెన్నోసార్లు బాబూజీని అడుగుతూ ఉండేవాడిని, బాబూజీ మనం ఇంత చేస్తున్నాం, ఏమైన ఫలితం ఉంటుందంటారా? దానికి బాబూజీ ఆ ప్రశ్న ఎప్పుడూ వెయ్యొద్దన్నారు. కాబట్టి మనం ఫలితాలను గురించి ఆలోచించం. కేవలం చెయ్యడమే, ఫలితాలు అవే వస్తాయన్న విశ్వాసం ఉంచండిఅంతే."

# మణపాక్కంలో సెమినార్లు






## సెప్టెంబర్ 4–9, 2012

అలాహాబాద్ నుండి 630 మంది అభ్యాసీలు ఈ సెమినార్‌లో పాల్గోనడానికి వచ్చారు. సెమినార్ సమయములో మామూలుగా జరిగే సత్సంగాలు, సమావేశాలే కాకుండా అభ్యాసీలకు రెండు సార్లు మాస్టర్‌ని కలిసే అవకాశము దొరికింది. అభ్యాసీలందరూ ఎంతో క్రమశిక్షణతో మాస్టర్ కాటేజ్ ముందు చేరగా, మాస్టర్‌గారు రెండు రోజులపాటు సాయంత్రము పూట వీల్ చెయిర్‌లో బయటికి వచ్చి అభ్యాసీలందరినీ కలిశారు. అందరూ సంపూర్ణ నిశ్శబ్దముతో ఉండేవారు, మాస్టర్ 10–15 నిముషాల పాటు అభ్యాసీలతో గడిపేవారు.

## సెప్టెంబర్ 11 –16, 2012

ఈ వారము సెమినార్‌కి విశాఖపట్నము, దాచేపల్లి సెంటర్స్ నుండి దాదాపు 530 మంది అభ్యాసీలు హాజరయ్యారు. సెమినార్‌లో భాగముగా మాస్టర్ డార్మిటరీ A కి వచ్చి కొద్దిసేపు ప్రసంగించారు.

## సెప్టెంబర్ 18 – 23, 2012

ఈ సెమినార్ ఆంధ్రాలోని కోస్తా ప్రాంతాలైన తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి మరియు కాకినాడ సెంటర్లకు నిర్వహించారు. దాదాపు 430 మంది అభ్యాసీలు పాల్గోన్నారు. 22 న మాస్టర్ అభ్యాసీలను కలిసి వారికి సిట్టింగ్ ఇచ్చి ఉపన్యసించారు. ప్రతీ రోజూ సత్సంగ్‌లతో పాటు ఉపన్యాసాలు ఉండేవి, అభ్యాసీలు అన్ని కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 25 – 30, 2012

కోల్‌కత్తా, పశ్చిమ బెంగాల్‌లోని ఇతర సెంటర్ల అభ్యాసీలు, సిక్కిం మరియు త్రిపుర సెంటర్ల అభ్యాసీలు ఈ సెమినార్‌కి కలిసి వచ్చారు. సో॥ కమలేష్ పటేల్ ఈ సెమినార్, ఇంకా ఇతర సెమినార్లలో చురుకుగా పాల్గొన్నారు. వారు ఎన్నో ఉపన్యాసాలు ఇచ్చారు, ప్రత్యేకించి మాస్టర్‌కి శారీరకముగా సాన్నిహిత్యముగా ఉండాలనుకొని వారికి ఇబ్బంది కలిగించవద్దనీ, వారిని మన అంతరంగములో అనుభూతి చెంది వారు మనకు ఆధ్యాత్మికముగా ఏమి చేస్తున్నారో గమనించమన్నారు. మాస్టర్‌గారు కలవాలనుకున్ననూ ఆశ్రమము వెలుపల జరుగుతున్న రోడ్డు మరమత్తు పనుల వలన సో॥ మాధవ గారి ఇంట్లో అందరినీ కలిశారు. ఒక రోజు కోల్‌కత్తా అభ్యాసీలు, మరొకరోజు సిక్కిం అభ్యాసీలు మాస్టర్‌ని కలిశారు. ఈ విధంగా మాస్టర్ అందరిపై ఆధ్యాత్మికముగా పని చెయ్యడమేకాక అందరినీ కలవడానికి యత్నించారు. ఈ సెమినార్‌లో 460 మంది అభ్యాసీలు పాల్గొన్నారు, ఆశ్రమములో ఎటుచుసినా అభ్యాసీలతో కళగా, అందరూ నూతనోత్తేజాన్ని అనుభూతి చెందారు.

## అక్టోబర్ 2 – 7, 2012

చైనా మరియు తూర్పు దేశాల నుండి 70 మంది అభ్యాసీలు చాలా దూర ప్రాంతాల నుండి వచ్చి ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. మాస్టర్‌గారు ఎప్పటికప్పుడు జరుగుతున్న కార్యక్రమాల వివరాల్ని తెలుసుకొంటూ అవసరమైనప్పుడు మార్గనిర్దేశము చేశారు.









## అక్టోబర్ 9 – 14, 2012

BMA చెన్నై ఆశ్రమములో 530 మంది మాస్టర్‌గారి దివ్య సన్నిధిలో గడపడానికి పాత్రులయ్యారు.ప్రతిరోజూ శక్తివంతమైన మూడు సిట్టింగ్‌లు అందరి హృదయాలను పూర్తిగా నింపాయి. అక్కడి నిర్మల వాతావరణము, వాలంటీర్ల అంకిత భావము, కనువిప్పు కలిగించే ఉపన్యాసాలు మరియు ఆశ్రమములోని ప్రశాంతత అందరిలో ఉత్కంఠ కలిగించాయి.

మాస్టర్ హాల్లోకి వచ్చి మాట్లాడటము అందరినీ ఆశ్చర్యచకితుల్ని చేసింది. వారు సో॥ కమలేష్ పటేల్ ఆఫీస్‌లో గడపటము మరో ఆశ్చర్యము, అక్కడ ప్రేమ ప్రవహిస్తోంది.

ఒక వారము చాలా తక్కువ సమయముగా అనిపించింది, కానీ మనము పొందినది కొన్ని యుగాలపాటు నిలుస్తుంది. వారు ఇచ్చిన స్థితిని నిలుపుకోవడము మన బాధ్యత. మొత్తముగా ఈ సారి ఆశ్రమ పర్యటన చాలా ఉపయుక్తముగా ఉంది, అందరూ ఎంతో అనందించారు.

## ఈ–ఫెసిలిటేటర్ హెల్ప్ డెస్క్, లక్నో

లక్నో ఆశ్రమములో ఇంటర్నెట్ వినియోగము తెలియని అభ్యాసీల కోసము ఈ–ఫెసిలిటేటర్ హెల్ప్ డెస్క్‌ను ప్రారంభించారు. ఈ హెల్ప్ డెస్క్ ద్వారా అభ్యాసీలకు ఈ–మెయిల్స్ పంపడము, ఆశ్రమ వెబ్ సైట్ చూడటము, డెయిలీ రిఫ్లెక్షన్స్, విస్పర్స్, సహజ సందేశ్‌లకు సబ్‌స్క్రైబ్ చేసుకోవడము, ఆన్‌లైన్ అప్లికేషన్స్ నింపడము వంటి అంశాలను నేర్పిస్తారు. ఇది ఇటీవలే ఇచ్చిన ఉపన్యాసాలను, ఈ–మెయిల్ ద్వారా కొత్తగా వచ్చిన విషయాలను తెలుసుకోవడాన్ని సులభతరము చేస్తుంది.

## మంగళూరు ఆశ్రమ స్థలము



మంగళూరు – బెంగళూరు హైవే మధ్య, మంగళూరుకి 18 కి॥ మీ॥ దూరములో బంట్వాల్ తాలూకాలో 12 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేయడము ద్వారా ధ్యానానికై మంగళూరు అభ్యాసీల శాశ్వత స్థలాన్వేషణ ఫలించింది. ఈ స్థలము హైవేకి 5 కి॥ మీ॥ దూరములో కెనరా ఇంజనీరింగ్ కాలేజ్‌కి ఎదురుగా ఉంది.

4 ఎకరాల స్థలము ఆశ్రమ నిర్మాణానికి, 8 ఎకరాల స్థలము అభ్యాసీల రెసిడెన్షియల్ కాలనీకి కేటాయించారు.

సెప్టెంబర్ 19,2012 న ఆశ్రమ నిర్మాణ పనులు ప్రారంభించడానికి ముందు సత్సంగ్ నిర్వహించారు. మాస్టర్ తన దీవెనలు తెలియజేయగా, సో॥ కమలేష్ పటేల్ పరిశుద్ధ మనసుతో ఉండటానికి అభ్యాసీలను ఆ ముందు రోజు కూడా ధ్యానము చేయమన్నారు. మంగళూరు, పుత్తూరు మరియు మైసూర్ సెంటర్ల నుండి 50 మంది అభ్యాసీలు సత్సంగ్‌కి హాజరయ్యారు. అక్కడి వాతావరణము మాస్టర్‌గారి కృపతో నిండినది. సత్సంగ్ తరువాత సో॥ ప్రసాద్ క్రిష్ణా సహజమార్గ సిద్ధాంతాలు 15 వ సంపుటిలో ప్రచురించిన సందేశాన్ని చదివి వినిపించారు. తరువాత తను ఉపన్యసించి సో॥ సుబ్రాయా గారి పనిని మెచ్చుకున్నారు. సో॥ రాధా క్రిష్ణా, సో॥ అన్నాజీ రావ్, సో॥ నళిని కూడా మాట్లాడారు. స్వర్గీయులు సో॥ సర్‌నాథ్ గారు రచించిన భజనలని సో॥వనజాక్షి ఆలపించారు. సత్సంగ్ అయిన వెంటనే రోడ్డు మరియు లేఔట్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. సత్సంగ్ నిర్వహించడానికి తాత్కాలిక ధ్యాన మందిరాన్ని త్వరలో ఏర్పాటు చేస్తారు.



# యువజన కార్యక్రమాలు

## యూత్ ప్రోగ్రామ్, కోల్కతా

దాదాపు 25 మంది అభ్యాసీలు అక్టోబర్ 14, 15 బి.ఎమ్.ఎ. కి వచ్చారు. సత్సంగ్ మరియు అల్పాహారము తరువాత సాధనకు పునాది అనే అంశములో ప్రార్ధన భాగాన్ని సో॥ లీనా డేవ్ ఉపన్యసించారు. ప్రతీ అభ్యాసీ ప్రార్ధన అర్ధాన్ని లోతుగా అవగాహన చేసుకున్నామని చెప్పారు. సాయంత్రము సేవ అనే అంశముపై మాస్టర్ ఇచ్చిన రెండు ఉపన్యాసలని విన్నారు.

అభ్యాసీ జీవితములో శ్రీ Mల ప్రాధాన్యతను సమీక్ష చేసుకోవడానికి 15 వ తేదీన ఆరు ప్రశ్నలు ఇచ్చారు. ఇది కేవలము ఆత్మ పరిశీలన చేసుకోవడానికే కాక ఉత్తేజపరిచే కార్యక్రమముగా ఉండి అందరూ తమ అనుభవాలను నిజాయితీగా పంచుకున్నారు.

మధ్యాహ్నము CREST ఖరగ్‌పూర్ వీడియో ప్రదర్శించి, త్వరలో జరగబోయే యూత్ సెమినార్‌లో పాల్గొనేలా ప్రోత్సహించారు. దీని తరువాత సేవ అంశముపై మాస్టర్ ఇచ్చిన మరో ఉపన్యాసాన్ని విన్నారు.

ఈ రెండు రోజులూ, సరైన సమయములో సాధన చెయ్యడము ద్వారా క్రమశిక్షనతో కూడిన జీవితాన్ని గడిపేలా ప్రోత్సహించారు. సా॥ 4 గం॥ సత్సంగ్‌తో ఈ కార్యక్రమము ముగిసింది. కిచెన్ వాలంటీర్లు, ఆశ్రమ మేనేజర్ వీరితో కలిశారు, వీరి మధ్య ప్రత్యేక బంధము ఏర్పడింది.

## అహ్మద్‌నగర్ సెంటర్, మహారాష్ట్ర

ఆగష్టు 26 న ఒక యూత్ ప్రోగ్రామ్ జరిగింది. 18 – 35 మధ్య వయసు ఉన్న 8 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. యువ అభ్యాసీల ద్వారా సెంటర్ వృద్ధిని ప్రోత్సహించడము ఈ కార్యక్రమ ప్రధానోద్దేశము. ఈ కార్యక్రమన్ని భజనతో ప్రారంభించి, తర్వాత సంస్కారాలపై ఒక నాటకాన్ని వేశారు. ఉత్సాహవంతులైన అభ్యాసీలకు సహజమార్గాన్ని ఎలా వివరించాలి, భౌతిక మరియు ఆధ్యాత్మిక జీవితములో సమతుల్యతల గురించి ఎలా వివరించాలో చర్చలు, ఉపన్యాసాలు జరిగాయి. ముగింపుగా యురోపియన్ యూత్ సెమినార్ వీడియోని ప్రదర్శించారు. అభ్యాసీలందరూ చర్చా కార్యక్రమాలలో ఉత్సాహముగా, చురుకుగా పాల్గొన్నారు. ఈ ప్రోగ్రామ్ ఇంటరాక్టివ్‌గా ఉపయుక్తమైనదిగా ఉంది.

## ది గ్లోబల్ యూత్ నెట్‌వర్క్

ప్రపంచ వ్యాప్తంగా సహజమార్గ యువత ఒక సమూహముగా ఏర్పడడానికి దీనిని ప్రారంభించారు. సహజముగానే ఇంటర్నెట్ ద్వారా ఇది ప్రారంభమైనది, అందరూ ఎంతో ఉత్సాహముగా పాల్గొనడముతో వెబినార్స్ ప్రారంభించారు. దీని ద్వారా అభ్యాసీలు సమన్వయమవ్వటానికి, సహజమార్గ వివిధ కార్యక్రమాలలో, ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో వాలంటీర్స్‌గా పాల్గొనడానికి ఎంతగానో సహకరిస్తుంది.

యువ అభ్యాసీలు ఒంటరిగానో లేదా కొత్తగా పెళ్ళైన వాళ్ళే ఉంటారు. చాలా మంది విద్యాభ్యాసము చేస్తూనో, కెరీర్ ప్రారంభ దశలో ఉంటారు. జీవితము క్రియాశీలతతో, బిజీగా ఉండి ఆకర్షణలతో మరియు లక్ష్యాలతో చుట్టు ముట్టి ఉంది. సాధన ఎంతో కీలకమైన ఈ దశలో హాస్యాస్పదముగా కొన్నిసార్లు చాలా నిర్లక్ష్యానికి గురవుతోంది.

మొదటి యూత్ వెబినార్ జూన్ 29 న జరిగింది. సో॥ బిల్ పేకాట్ మిషన్ కార్యక్రమాల్లో పాల్గొనమని, సో॥ సంతోష్ కాంజీ క్రమశిక్షణతో కూడిన సాధన ప్రాముఖ్యతను నొక్కి వక్కాణించారు.

ఆగష్ట్ 25 న ఈ గ్రూప్ ఆన్‌లైన్ ద్వారా మళ్ళీ కలిశారు. వీరు కాలిఫోర్నియా, ఆస్ట్రేలియా, లాటిన్ అమెరికా, యూరోప్, మధ్య ప్రాచ్య దేశాలు మరియు ఇండియాకు చెందినవారు. ఉత్తేజపరిచే అద్భుత ప్రజంటేషన్స్ కాలానికీ, ప్రాంతాల సరిహద్దులకు అతీతముగా ప్రేమతో కూడిన వాతావరణాన్ని సృష్టించాయి.

దీనికి సంభందించిన సమాచారానికి, ఆహ్వానాలకు ఈ లింక్ ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చు:
https://docs.google.com/spreadsheet/viewform?formkey=dE8wRmdCR2txVkNlcXAtTmNCX2d3UHc6MA#gid=0

## సహజ్ పిక్నిక్, భిల్వారా, రాజస్థాన్

సెప్టెంబర్ 29 న 22 న మంది యువ మరియు చైల్డ్ అభ్యాసీలు హరిణి మహదేవ్ అనే పిక్నిక్ స్పాట్‌లో కలిశారు. సింహ హృదయము అనే అంశాన్ని ఎంచుకొని నాయకత్వ లక్షణాలు, నిర్భయము అనే వాటిపై చర్చించారు. ఒక ప్రశ్నోత్తరాల చర్చ జరుగగా అందులో పాల్గొన్నవారి సమధానాలు, మాస్టర్ ఈ అంశానికి చెందిన చెప్పిన కథలను పోలి ఉన్నాయి. మాట్లాడకుండా సంభాషించుకోవడము అనే ఆట చాలా తమాషాగా ఆలోచనను రేకెత్తించేదిగా ఉంది. పాల్గొన్నవారందరూ ఈ పిక్నిక్‌ను మెచ్చుకున్నారు.






## ఎన్ ఎస్ ఎస్ క్యాంప్, తిరుప్పూర్ డైమండ్ జూబ్లి పార్క్:



తిరుప్పూర్ డైమండ్ జూబ్లి పార్క్ లో సెప్టెంబరు ఇరవైమూడు నుండి ఇరవైతొమ్మిది వరకు నింజప్ప కార్పోరేషన్ హైస్కూల్, కె ఎస్ సి ప్రభుత్వ హైస్కూల్ ల సహకారంతో, అరవైమంది విద్యార్థులకు ఎన్ ఎస్ ఎస్ క్యాంపు, శ్రీ రామచంద్రా మిషన్ చే నిర్వహించబడింది.

23 వ తేది సాయంత్రం ఈరెండు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాలల నుండి ఉపాధ్యాయులు ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్నారు. రహదారులపై భద్రత, ప్లాస్టిక్ వాడకం నిషేధం, డెంగ్యూజ్వరం, ప్రథమ చికిత్స, మొక్కలు నాటడం మొ. విషయాలపై అతిథులు, అభ్యాసీలు అవగాహన సదస్సు నిర్వహించారు. సాయంత్ర కార్యక్రమంలో ఓ ప్రశ్నల పోటీ, వివేకానందుడు-ఆధ్యాత్మికత అనే అంశంపై ప్రసంగం, 'ప్రకృతి పరిరక్షణ' పై ఒక లఘు చిత్ర ప్రదర్శన జరిగాయి.

29 వ తేదీ పంచాయితీ అధ్యక్షులు ముగింపు కార్యక్రమానికి అధ్యక్షత వహించగా, శ్రీ రాజారాం, డి ఎస్ పి (దక్షిణం) గారు విద్యార్థులకు ప్రోత్సాహక పత్రాలు అందించారు.

ఆరెండు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు డి జె పార్కులో ఒక వారంరోజులున్నారు. వారందరికీ మన గురుదేవుల గురించి, మన సాధన గురించి తెలుసుకోవడానికి అది ఒక సదవకాశం.

## మధురై ఆశ్రమంలో ఆధ్యాత్మిక సదస్సు:

సెప్టెంబరు 28 నుండి 30 వరకు, మూడు రోజుల సదస్సు నిర్వహణకోసం క్షేత్రీయ కో-ఆర్డినేటర్ సో. ఎన్. ప్రకాష్, జోనల్ ఇన్-చార్జి టి.వి. విశ్వనాధరావ్ లు మధురై ఆశ్రమాన్ని సందర్శించారు. మధురై, దాని చుట్టుపక్కల కేంద్రాలనుండి సుమారు 625 మంది అభ్యాసీలు ఈసదస్సులో పాల్గొన్నారు.

28 వ తేది సాయంత్రం 5.15 ని.లకు సత్సంగ్ తో సదస్సు ప్రారంభమైంది. రాత్రి భోజనం, విశ్వప్రార్థనల తరువాత 9.15 ని.లకు మరో సత్సంగ్ నిర్వహించబడింది. సో.ప్రకాష్ "ఈ సదస్సు చాలా తీవ్రత కలదియని, సత్సంగ్ కి, సత్సంగ్ కి మధ్యకాలంలో అభ్యాసీలు ఎన్నిసార్లు వీలయితే అన్నిసార్లు ధ్యానం చేయాలని లేదా మిషన్ పుస్తకాలు చదవాలనీ లేదా నిశ్శబ్దం పాటించాలనీ, గురుదేవుల ప్రాణాహుతి ప్రసారాన్ని గ్రహించాలనీ, హృదయాంతరాళాలలోకి వెళ్ళి గురుదేవుల ఉనికిని అక్కడ అనుభూతి చెందాలని" సూచించారు.

అభ్యాసీలందరూ వారి అంత: స్థితిని, వారిలో వస్తున్న మార్పులను వారి డైరీలలో వ్రాసుకోవలసిందిగా కోరడమైనది. ధ్యానానికి ముందు, తరువాత అంత:స్థితిలోని మార్పును ఎలా చదవాలి, డైరి యొక్క ఆవశ్యకతను తెలియచేసే కరపత్రాలు అందరికీ అందించబడ్డాయి.

29వ తేదీన, నాలుగు సార్లు సత్సంగ్ నిర్వహించబడింది. సో.ప్రకాష్, 'విస్పర్స్ ఫ్రం ద బ్రైటర్ వరల్డ్' నుండి ప్రతి సత్సంగ్ అనంతరం సందేశాలను చదివారు. 30వ తేదీన, ఆదివారం నాడు ఉదయం 7.30 ని.లకు, 11.30 నిలకు సో.ప్రకాష్ చే సత్సంగ్ నిర్వహించబడింది. సత్సంగ్ అనంతరం, అభ్యాసీలు తమపై తాము పనిచేసుకోడానికి ఈసదస్సు ఉపయోగపడుతుందని, గురుదేవుల ఇచ్ఛానుసారం అభ్యాసీలందరూ సమాజంలో ప్రేమ, సమభావం, శాంతి నెలకొల్పడానికి కృషి చేయాలని సో.ప్రకాష్ అన్నారు.

## దక్షిణ తమిళనాడులో జోనల్-ఇన్-ఛార్జి పర్యటన:



సో.టి.వి.విశ్వనాధరావ్, తమిళనాడు (దక్షిణ) జోనల్-ఇన్-ఛార్జి గారు, ఆగష్టు 22 నుండి 26 వరకు తమిళనాడులోని దక్షిణ జిల్లాలైన తిరునల్వేలి, టుటికోరన్ సందర్శించారు. ఆయన చెన్నివల్లికులం, శివకాశి, కోవిల్ పట్టి, టుటికోరన్, తిరునల్వేలి, చెర్నమహదేవి, వల్లూర్, కలక్కాడ్, కోట్టైకరుంగలం మరియు పేదకంగులం కేంద్రాలు పర్యటించారు. సాతూరు, ఆలమరంతు పట్టీలో కొద్దిమంది అభ్యాసీలతో కొత్త కేంద్రాలు ప్రారంభింపబడ్డాయి.

తూతుకూడిలో నేషనల్ థర్మల్ పవర్ కార్పోరేషన్, హోలిక్రాస్ హోమ్ సైన్స్ కాలేజీలో ఆహ్వాన సదస్సులో ప్రసంగించారు. ఇంకా సమూంగరంగాపురంలో, ముక్కోడల్ లలో కూడా ఆయన ప్రసంగాలు కొనసాగాయి. ఈ సందర్భంగా కొత్తవారికి మూడు ప్రారంభ సిట్టింగులు ఇవ్వడం జరిగింది, తద్వారా ఈ ప్రాంతాలన్నింటిలో సంస్థ కార్యక్రమాలు జరిగాయి.

## శిక్షణా కార్యక్రమాలు

### ప్రచురణలపై అవగాహన – మంగుళూరు, కర్ణాటక



"మన ప్రచురణలను చదవడంలో ఉన్న ఆనందాన్ని పంచుకోవడం" అనే అంశంపై ఒకరోజు సదస్సు మంగుళూరులో జరిగింది. దీనికి యాభైమంది అభ్యాసీలు హాజరయ్యారు. ఈ సదస్సులో – చదవడం యొక్క ప్రాధాన్యత, మనం పుస్తకాలెందుకు చదవాలి? దాని వలన కలిగే అధ్యాత్మిక లాభాలు, పుస్తకాలు ఏవిధంగా చదవాలి? మన ఆధ్యాత్మిక గమ్యం చేరడానికి పుస్తకాలు ఎలా సహాయపడతాయి? వంటి ముఖ్యమైన విషయాలు చర్చించబడ్డాయి. జాగృతం చేసేవిగా, సమాచారంతో కూడుకున్నవిగా ఉన్న మాస్టరుగారి ప్రసంగాల వీడియో, ఆడియోలు ఇందులో ప్రదర్శించబడ్డాయి.

### ప్రశిక్షకుల సదస్సు, కేరళ

సెప్టెంబరు 23న ఉత్తర మలబార్ కేంద్రానికి సంబంధించిన ప్రశిక్షకులందరూ తలశేర్రీలో కలుసుకుని కేంద్రాలని ఎలా అభివృద్ధి చేయాలి?, పూర్తిరోజు కార్యక్రమం ఎలా ఉండాలి? అనే అంశాలు చర్చించడం జరిగింది. పూర్తిరోజు కార్యక్రమాలలో ప్రసంగించవలసిన అంశం ప్రక్కదారులు పట్టకూడదనీ, అలాగే అందరు అభ్యాసీలకు తమ అభిప్రాయాలను వ్యక్తపరచే అవకాశం కలుగజేయాలని నిర్ణయించబడింది. ఒకవేళ ఏదైనా ఉదాహరణలు చెప్పదలచుకునే పక్షంలో అవి మన సంస్థ పుస్తకాలనుండే ఉండాలని కూడా స్పష్టం చేయడం జరిగింది. అక్టోబర్ 23న 'విస్పర్స్ ఫ్రం ద బ్రైటర్ వరల్డ్' పై ఒక పూర్తి రోజు కార్యక్రమం జరగాలని తీర్మానించడమైనది.

### ప్రచురణల కార్యక్రమాన్ని అభివృద్ధి చేయడం, మైసూర్

దాదాపు 15 కేంద్రాలనుండి 43 మంది హాజరైన జిల్లాస్థాయి 'ప్రచురణా వాలంటీర్ల సదస్సు' సెప్టెంబరు 1, 2 తేదీలలో మైసూరులో జరిగింది. మంచి వాలంటీర్లుగా తయారవ్వడానికి సాధన యొక్క ఆవశ్యకత గురించి ఒక సమావేశం జరిగింది. ప్రచురణలో భాగములయిన వాలంటీర్లు, పుస్తకాలు, ముద్రణ, అమ్మకాలు, పంపకాలు. గురించి విశదంగా చర్చించడం జరిగింది. వాలంటీర్లు సంస్థ పుస్తకాలను చదవడం యొక్క ఆవశ్యకతను నొక్కి వక్కాణించబడింది. జిల్లావారి ప్రణాళికలు, మార్గదర్శకాలు చర్చించి, అందరి లబ్దికోసం అవి చెప్పబడ్డాయి.



### 'అవలోకన' – బెంగుళూరు, కర్ణాటక

175 అభ్యాసీలు హాజరైన ఒక ఉన్నతస్థాయి శిక్షణా సదస్సు కన్నడంలో సెప్టెంబరు 8,9 తేదీలలో బనశంకరి ఆశ్రమంలో జరిగింది. సహజమార్గము యొక్క సూక్ష్మమైన లోతైన అంశాలను పరిశీలించడం, అర్థం చేసుకోవడం ఈ సదస్సు ముఖ్య ఆశయం. ఇందుకు ఎన్నుకున్న అంశాలు: సహజమార్గము–ఒక జీవన విధానం, మన వికాసంలో గురుదేవుని పాత్ర, వారితో మన సంబంధం, మన ప్రయాణంలో ఉత్పన్నమయ్యే ప్రేమ దశలు, ప్రగతి, ప్రసారము, పరిశీలన. గురుదేవుల సందేశాలు వివరించే ఒక ప్రశ్న–జవాబుల సదస్సు, అందరూ పాల్గొనడానికి వీలుగా నిర్వహింపబడింది.

### కన్నడ అనువాద శిక్షణా సదస్సు



కన్నడ అనువాదం కోసం శిక్షణాసదస్సు రెండు దశలలో జరిగింది. మొదటిది జూన్ 17న, రెండవది ఆగష్టు 5న. దీని ఉద్దేశం, ఔత్సాహిక అనువాదకులకు మాస్టరుగారి ప్రసంగాలు, పుస్తకాలు, వీడియో సంక్షిప్త వ్యాఖ్యలు అనువాదం చేయడం కోసం సహకరించడం, మనకిచ్చిన కాలవ్యవధిలో ఆ పనిని పూర్తి చేసేలా చూడడం. ఇందులో 17 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. సో.రామశాస్త్రి, సో.బి.జి. సుబ్రహ్మణ్య ఈ సదస్సు నిర్వహించారు.

ముందుగా, సహజమార్గ పుస్తకాల నుండి ఇంగ్లీషు చిన్నభాగాలను వారికి అందజేసి, వాటిని అనువదించమనడం జరిగింది. రెండో దశలో అలా అనువాదం చేసిన కొన్నింటిని చదవడం జరిగింది. వాటిలో బాగున్న అంశాలు, లోటుపాట్లు చర్చించారు. త్రైమాసిక పత్రికలలో వ్యాసాలు వ్రాయడానికి అవసరమైన కొన్ని చిట్కాలు చెప్పడం జరిగింది. ఈ సదస్సు ఎంతో ఉపయుక్తంగా ఉందని అందరూ భావించారు.

## మార్గదర్శనం




### అహమ్మదాబాదు, గుజరాత్

అహమ్మదాబాదు సెంటర్ ఇంఛార్జి సో॥ జిగ్నేష్ షేలత్ గారు "జీవితం యొక్క యదార్ధ లక్ష్యాన్ని గురించిన అవగాహన" అనే శీర్షికపై కార్యక్రమానికి అక్కడి కాలేజీ విద్యార్థులను ఆహ్వానించారు. ఆగష్టు 7, 2012 న జరిగిన ఈ కార్యక్రమంలో ఎనిమిది కళాశాలల నుండి అరవై ఏడు మంది విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమం ఒక ప్రెజంటేషన్‌తో మొదలుపెట్టి, అయిదు విషయాలపై విద్యార్థులకు సామూహిక చర్చలను నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని ముగిస్తూ, సహజ మార్గ ధ్యాన పద్ధతిని వివరించడం జరిగింది. దీనికి చాలా మంది స్పందించి సాధన ప్రారంభించటానికి సంసిద్ధులయ్యారు. కార్యక్రమం అంతా కూడా మాస్టరు గారి సాన్నిధ్యాన్ని అనుభూతి చెందడం జరిగింది.

### త్రివేండ్రం, కేరళ

ఎర్నస్ట్ అండ్ యంగ్, ఇన్ఫోసిస్ కంపెనీల హెచ్.ఆర్. బృందాల ఆహ్వానం మేరకు మూడు ఓపెన్ హౌస్ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలు ఆగష్టు 9 న, 13 న, ఇన్ఫోసిస్ టెక్నో పార్క్ క్యాంపస్‌లోనూ, ఆగష్టు 16 న ఎర్నస్ట్ అండ్ యంగ్ కంపెనీ ప్రాంగణంలోనూ జరిగాయి. ఒక వారం క్రితమే ఆయా కంపెనీ ఉద్యోగులకు ఈ కార్యక్రమాలను గురించిన సమాచారం ఈ-మెయిళ్ళ ద్వారా తెలియజేయడం జరిగింది. ధ్యానం ఏ విధంగా పని-జీవితాల మధ్య సమతుల్యతను సాధిస్తుందో, ఏ విధంగా ఆంతరంగిక ప్రశాంతత, సామరస్యంతో కూడిన జీవితం చేకూరుస్తుందో, ఏ విధంగా వ్యక్తి పరిణతికి దోహదపడుతుందో అన్న చర్చలతో కార్యక్రమం ప్రారంభమయ్యింది. ఆ తరువాత ధ్యానం యొక్క లక్ష్యం, హృదయంపై ధ్యానం, మార్గదర్శకుని అవసరం, శ్రీ రామ చంద్ర మిషన్ కార్యకలాపాలను గురించి తెలియజేయడము జరిగింది. ఈ సమావేశాలు మధ్య-మధ్యలో ప్రశ్నలను అడుగుతూ, అందరూ ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.

### లమ్‌డింగ్, అస్సాం

అస్సాంలోని గౌహాతి వద్ద ఉన్న లమ్‌డింగ్ అనే చిన్న ప్రదేశంలో ఒక ఓపెన్ హౌస్ నిర్వహించడం జరిగింది. సహజ మార్గ్ చరిత్రే లేని ఈ



ప్రదేశమ్లో అతి కష్టం మీద సోదరులు అవిజిత్ దే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో విద్యార్థులు, అధ్యాపకులు, లాయర్లు, వ్యాపారవేత్తలతో సహా ముప్పై నాలుగు మంది ఔత్సాహికులు పాల్గొన్నారు. "మానవ జీవితంలో ధ్యానం యొక్క పాత్ర" అనే విషయంపై సోదరులు అశోక్ సేన్ గుప్తా గారు అవగాహన కలుగజేసారు. అక్కడ చాలా మంది బెంగాలీ మాట్లాడేవారే కావడం వల్ల, ఈ కార్యక్రమాన్ని బెంగాలీలో నిర్వహించడం జరిగింది. జోన్ ఇంఛార్జ్ సోదరులు ధనీ చంద్, సోదరులు రాజు శర్మ కూడా హాజరయ్యారు. మొత్తం పధ్నాలుగు మంది అభ్యాసులయ్యారు. మరో అయిదు మంది తరువాతి వారము వస్తామన్నారు.

### ప్రొద్దుటూరు, ఆంధ్ర ప్రదేశ్

కడపలోని ప్రొద్దుటూరులో, రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ (RTPP) ఉద్యోగుల నిమిత్తం, ఇంజనీర్ల సంఘం ఆహ్వానం మేరకు 150 ఇంజనీయర్ ఉద్యోగులకు సెప్టెంబరు 1 న ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సహజ మార్గ ధ్యాన పద్ధతిని గురించి, ధ్యానం యొక్క ప్రాముఖ్యతను గురించి, సహజ మార్గ మౌలికాంశాలను గురించి సోదరులు తుపాకుల భిక్షం గారు చక్కటి ప్రసంగం చేసారు. పాల్గొన్నవారు ఆకర్షితులై మొత్తం 35 మంది సాధన ప్రారంభించారు.

అదే రోజున చుట్టు ప్రక్కల కేంద్రాల అభ్యాసులందరూ కూడా సమావేశము అవడం జరిగింది. ప్రొద్దుటూరు చాలా చిన్న కేంద్రమైనా కూడా సుమారు 300 మంది అభ్యాసులు సోదరులు గంగాధర్ గారు, భిక్షం గారు నిర్వహించిన సమావేశానికి హాజరయ్యారు.

### శ్రీనగర్, జమ్మూ & కాశ్మీర్

శ్రీ నగర్‌లోని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ క్యాంపస్ వేదికగా సెప్టెంబర్ 1 న CRPF అధికారుల భార్యలకి ఓపెన్ హౌస్ నిర్వహించారు. సో॥

DIG సందీప్ దత్తా గారి భార్య, సో॥ రజని దత్తా మనస్సు, శరీరముల సమన్వయాన్ని అంచనా వెయ్యడానికి ఒక వ్యాయమము చెయ్యించారు.





సభ్యుల పట్ల ప్రేమ, ఆప్యాయతలను, సమాజము పట్ల దయ, దాతృత్వ మరియు జాలి వంటి గుణాలను పెంపొందించుకోవసిన అవసరాన్ని వివరించారు. సో॥ గంగా ప్రసాద్ ధ్యానము ఏకాగ్రత వృద్ధికి, మనలో ఆధ్యాత్మిక సామర్థ్యాన్ని మేల్కొలపడానికి ఎలా దారితీస్తుందో వివరించారు.

సో॥ చంద్రకాంతా, సో॥ రజని దత్తా "సుఖ పరివారము", "స్త్రీ యొక్క బాధ్యత" అనే అంశాలపై ప్రెజెంటేషన్ ఇచ్చారు. మూల భయాలతో మొదలు పెట్టి ప్రశాంత స్థితి అనే ఉన్నత స్థితిని చేరుకోవాలని తపించే మానవ మనస్సుల గురించి వివరిస్తూ, అంతరంగ పరివర్తన యొక్క ప్రయాణము అనే అంశముపై ప్రెజెంటేషన్ ఇచ్చారు. చాలా మంది సాధన ప్రారంభించడానికి ఉత్సుకత చూపించారు. స్వభావము అంతర్గత విలువలకు సంభందించినదనే వాస్తవాన్ని వక్కాణించి చెప్పారు. ఇలాంటి స్వభావాన్ని పిల్లలు ఆదర్శప్రాయంగా తీసుకుంటారు.

శ్రీనగర్‌లో CRPF 82వ బెటాలియన్ అధికారులకు మరియు జవాన్లకు సెప్టెంబర్ 2 న ఇలాంటి మరో కార్యక్రమాన్ని నిర్వహించారు.

## మంగళూరు, కర్ణాటక

సెప్టెంబర్ 14 న శ్రీనివాసా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెనేజ్‌మెంట్ స్టడీస్

MBA మొదటి, ఆఖరి సంవత్సర విద్యార్థులకు, B.Ed మొదటి సంవత్సర విద్యార్థులకు మరియు శిక్షణా సిబ్బందికి ఒక ఒపెన్ హౌస్ నిర్వహించారు. వీరంతా దాదాపు 200 మంది ఉన్నారు. సో॥ ప్రసాద్ క్రిష్ణ సహజ మార్గము గురించి ఉపన్యసించారు. ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్‌తో సహా, పాల్గొన్న ఇతరులు ధ్యాన పద్ధతి గురించి ఎన్నో ఆసక్తికర ప్రశ్నలు వేశారు. చాలా మంది విద్యార్థులు కరపత్రాలను తీసుకొని, సాధనను ప్రారంభించడానికి అమిత ఆసక్తిని చూపారు.

## నెల్లూరు, ఆంధ్రప్రదేశ్

ప్రపంచ శాంతి దినోత్సవ సందర్భముగా సెప్టెంబర్ 21, 2012 న నెల్లూరులో నారాయణా ఫార్మసీ కాలేజ్‌లో వారి విద్యార్థులకు, శిక్షణా సిబ్బందికి మరియు పాలనా సిబ్బందికి 'విలువల ఆధారిత ఆధ్యాత్మికతతో కూడిన విద్య' మరియు 'ధ్యానము యొక్క ప్రాముఖ్యత' అనే అంశాలపై ఒక పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. విలువల గురించి మాట్లాడుతూ సో॥ ఉమా గంగాధర్ కుటుంబ

## బుచ్చిరెడ్డిపాలెము, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్

సెప్టెంబర్ 30 న పూర్ణదిన కార్యక్రమాలు మరియు ఒపెన్ హౌస్ నిర్వహించారు. బుచ్చిరెడ్డిపాళెము, సిద్దాపురము సెంటర్ల నుండి దాదాపు 96 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. ఒపెన్ హౌస్ సత్సంగ్ తరువాత ప్రారంభమై మధ్యాహ్నము వరకు జరిగింది, ఇందులో 55 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. 'మతము, ఆధ్యాత్మికత', 'ఆధ్యాత్మికత యొక్క ఆవశ్యకత', 'గురుకు యొక్క ఆవశ్యకత' లాంటి అంశాలపై ఉపన్యాసాల తరువాత ప్రశ్నోత్తర కార్యక్రమము జరిగింది. మధ్యాహ్నము దశాదేశాల ప్రాముఖ్యతా మరియు సాధనలోని మౌలిఖాంశాలపై చర్చలు జరిగాయి.

## ఖామగావ్, బుల్దానా జిల్లా, మహారాష్ట్ర

ఈ ప్రాంతానికి సహజమార్గ పరిమళాలు కొన్నేళ్ల క్రితమే పరిచయమైనప్పటికీ అవి నిద్రాణముగా ఉన్నాయి. ఇక్కడ కొందరు అభ్యాసీలు స్వయంగా తమపై మరియు కలిసికట్టుగా పనిచేయవలసిన అవసరాన్ని తమ అంతరంగములో గమనించారు. వీరంతా సెంటర్ వృద్ధికై మాస్టర్గారికి ప్రార్థించారు. త్వరలోనే వారు ఎక్కడికి వెళ్ళినా, ఎవరితో కలిసినా అందరూ ఆధునిక జీవితములో ధ్యాన అవసరాన్ని మరియు సహజమార్గము గురించి తెలుసుకోవడానికి ఎంతో ఉత్సాహాన్ని చూపేవారు. దగ్గరి సెంటర్ నుండి ప్రిసెప్టర్‌ని ఆహ్వానించి కేవలము ఒకటిన్నర రోజులోనే 5 ఒపెన్ హౌస్‌లు జరిపారు. ఇవి రెండు ఇంజనీరింగ్ కళాశాల సిబ్బందికి, ఒక ఆర్ట్స్ & సైన్స్ కళాశాల సిబ్బందికి, హిందుస్తాన్ యునిలీవర్ అధికారులకు మరియు ఇంకొకటి కెమిస్ట్ హాల్‌నందు జరిగాయి. పాల్గొన్న వారిలో ఉత్సాహము ప్రస్ఫుటముగా కనిపించినది, వారు అక్కడ ఉన్న ప్రిసెప్టర్‌లని సంప్రదించి పరిచయ సిట్టింగ్‌ల కొరకై వారితో టైమ్ ఫిక్స్ చేసుకున్నారు.





## హరూర్ ఆశ్రమము, తమిళనాడు

## కాంతి కేంద్రం



హరూర్ తమిళనాడులోని ధర్మపురి జిల్లాలో ఒక చిన్న పట్టణము. ఇక్కడి నుండి సేలమ్, ధర్మపురి మరియు తిరువన్నామలై లాంటి పెద్ద పట్టణాలకు స్టేట్ హైవేల ద్వారా వెళ్ళవచ్చు. పాత మరియు పిక్చర్స్క్యూ మోరాప్పూర్ రైల్వే స్టేషన్లు పది కిలో మీటర్ల దూరములో ఉన్నాయి. సెప్టెంబర్ 25, 1995న వాసవీ మహల్లో సో॥ V.K.సోమకుమార్ జరిపిన ఒపెన్ హోస్ ద్వారా ఈ సెంటర్ ప్రారంభమైనది. పాల్గొన్న 150 మందిలో 15 మంది అదే రోజు సిట్టింగ్ తీసుకున్నారు. తిరుప్పూర్, శంకగిరి మరియు ధర్మపురి నుండి ప్రిసెప్టర్స్ వచ్చి సిట్టింగ్‌లు ఇచ్చారు. అక్టోబర్, 1995 నుండి సెంటర్ పని చెయ్యడము ప్రారంభించినది. హరూర్ ఆశ్రమము తిరుపత్తూర్ మెయిన్ రోడ్డు పై హరూర్ నుండి 5 కిలోమీటర్ల దూరములో ఉంది. 1998లో స్థలానికై వెతకడము ప్రారంభించగా, ఏప్రిల్ 19, 2000 న సూర్యంపట్టి వద్ద 5 ఎకరాల స్థలాన్ని కొని రిజిస్ట్రేషన్ చేశారు. 17 ఫిబ్రవరి 2001న మాస్టర్‌గారు హరూర్ ద్యానమందిరాన్ని ప్రారంభించి అక్కడే రెండు రోజులు ఉన్నారు. 3500 మందికి పైగా అభ్యాసీలు పాల్గొన్నారు. వారి ఉపన్యాసములో మాస్టర్ కాంతి కేద్రము యొక్క ఆలోచనను విశదీకరించారు. "కానీ ఇది నిజంగా కాంతి కేంద్రము కావాలి, వదిలివేయబడిన దేవాలయములా ఇది చీకటి కేంద్రము కాకూడదు. వెలుగు ఎలా వస్తుంది? మనము ఒక అగ్గిపుల్ల తీసుకొని దీపపు ఒత్తిని వెలిగించినప్పుడే వెలుగు వస్తుంది, అదే కాంతి, లేదంటే అది చీకటి. కాబట్టి మనము ఇక్కడికి వచ్చి కాంతివంతము చెయ్యాలి, కాంతి తనంతట తానుగా రాదు. మనము ఇక్కడికి పరిశుద్ధమైన హృదయముతో రావాలి, అప్పుడు కాంతి స్వయంచాలకముగా వృద్ధి చెందుతుంది. అప్పుడు ఆ కాంతి ప్రకాశవంతమవుతుంది."








ఈ ఆశ్రమములో ఎన్నో చెట్లతో కూడిన అందమైన తోట ఉంది, ఇది





ఇక్కడి వాతావరణానికి ప్రశాంతతను తెస్తుంది. ధ్యానమందిరము 1000 చదరపు అడుగుల కొలతతో పై కప్పుకు AC షీట్‌తో ఉంది, దీని నిర్మాణము మూడు నెలల్లో డిసెంబర్, 2000 లో పూర్తయ్యింది. ఇవి కాకుండా 864 చదరపు అడుగుల డార్మిటరీ, చాలా శౌచాలయాలు, స్నానపు గదులు ఉన్నాయి. మాస్టర్ కాటేజ్‌తో పాటు విశాలమైన వంట గది, పైన పిక్చర్‌స్క్యూ గడ్డితో కూడిన డైనింగ్ హాల్ ఉంది.

మాస్టర్ ఆగష్టు 16, 2007న ఆశ్రమాన్ని రెండవసారి సందర్శించి సత్సంగ్ నిర్వహించారు. మాస్టర్‌గారు హరూర్ ఆశ్రమానికి శాశ్వత ధ్యానమందిరన్ని నిర్మించడానికి అనుమతించారు.

ఆశ్రమానికి పక్కన 7 ఎకరాల స్థలములో శ్రీ చారీజీ నగర్ హౌసింగ్ కాలనీ ఏర్పాటైంది. మాస్టర్ ద్వారా అభ్యాసీలకు 90 ప్లాట్లను నివాస అవసరాలకి కేటాయించారు. కాలనీలో నీటి అవసరాలకై 30,000 లీటర్ల సామర్థ్యముగల ఒవర్‌హెడ్ ట్యాంక్ నిర్మించారు.

మాస్టర్ హరూర్‌ని సందర్శించిన తర్వాత ఉత్తాంగరై, సింగారపెట్టై, కంబైనళ్ళూరు, బొమ్మిడి, పాప్పిరెడ్డిపట్టి, మొరాప్పూర్ మరియు కొత్తపట్టి లాంటి సబ్ సెంటర్స్ ఉనికిలోకి వచ్చాయి. మొత్తంగా 400 మంది అభ్యాసీలు హరూర్ దాని సబ్ సెంటర్స్‌లో సహజ మార్గాన్ని అభ్యసిస్తున్నారు. సత్సంగ్‌లతో పాటు సహజ మార్గ మాస్టర్ల పుట్టినరోజులు, ప్రిఫెక్ట్స్ మీటింగులూ మరియు శిక్షణా కార్యక్రమాలు జరుగుతుంటాయి.

# ప్రకటనలు

## కొత్త నియామకాలు

**డా॥ సత్య N. మండల్**
జోన్ ఇన్‌చార్జ్ – ఢిల్లీ (NCR)

**ఉపేంద్ర పాల్ ధావన్ IRS (రిటైర్డ్)**
డైరెక్టర్, CREST ఖరగ్‌పూర్

**సోదరి రూపాలి గర్గ్**
అసిస్టెంట్ డైరెక్టర్, CREST ఖరగ్‌పూర్

**C.S.రామచంద్ర మూర్తి**
మెయింటెనెన్స్ మేనేజర్, CREST ఖరగ్‌పూర్

**జగదీశ్ శరణ్ గుప్తా**
మేనేజర్, లక్నో ఆశ్రమము

**ఉల్లాస్ రావ్ కుంబ్లే**
సెంటర్ ఇన్‌చార్జ్, హైదరాబాద్

**శ్యామ్‌జీ మెహ్రోత్రా**
సెంటర్ ఇన్‌చార్జ్, లక్నో సెంటర్




## వర్ల్డ్ హెడ్‌క్వార్టర్స్, చెన్నైలో ఆర్కైవ్స్

మిషన్ చరిత్రను భద్రపరచడానికి WHQ, మనపాక్కములోని ఆర్కైవ్స్ టీమ్ చారిత్రక ప్రాముఖ్యత కలిగిన మిషన్ సాహిత్యాన్ని సేకరించి భద్రపరుస్తుంది. దీనికి సంబంధించి ఎటువంటి వస్తువులు ఉన్ననూ (ఫొటోలు, ఆడియో, వీడియోలు, పాత పుస్తకాలు, మాగజైన్స్, మన మాస్టర్లు ఉపయోగించిన వస్తువులు మరేదైనా ఎటువంటిదైనా) దయచేసి వాటిని ఆర్కైవ్స్ టీమ్‌కి అందించండి, వాటిని రాబోయే తరాల కోసము భద్రపరచవచ్చు. ఆర్కైవ్స్ టీమ్‌ని whq.archives@srcm.org ద్వారా సంప్రదించవచ్చు.

**To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org**

© 2011 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. "Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.